


లక్కీ డ్రా తీస్తున్న 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్, నమస్తే తెలంగాణ బృందం



ఆటో షో ముగింపు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

# ఆటో ఎక్స్‌పో షో అదరహో !

- ఖమ్మం నగరంలో ముగిసిన 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఆటో ఎక్స్‌పో షో
- జిల్లావాసుల నుంచి విశేష స్పందన
- చివరి రోజు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



సందర్శకులతో సందడిగా మారిన ఆటో ఎక్స్‌పో ప్రాంగణం

పదుల సంఖ్యలో స్టాళ్లు.. రకరకాల వాహన మోడళ్లు.. సందడిగా స్టాళ్లు.. కిటకిటలాడుతూ మైదానం.. ప్రతినిధుల డోమోలు.. వినియోగదారుల ప్రశ్నలు.. బ్యాంకర్ల రుణ ఆఫర్లు.. కొనుగోళ్ల హడావుడి.. వెరసి 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ఖమ్మం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీ జీఎన్ కళాశాల గ్రౌండ్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఆటో ఎక్స్ పో షో గ్రాండ్ సక్సెస్ అయింది. ఆదివారంతో షో ముగిసింది. వాహన ప్రేమికులు ప్రదర్శనకు విచ్చేసి తమ మనసుకు నచ్చిన కార్లు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేశారు.

– రఘునాథపాలెం/ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 4

## అద్భుత అవకాశం..



ఆటో ఎక్స్ పో షో వినియోగదారులకు అద్భుత అవకాశం. నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే చేసిన ప్రయత్నం అభినందనీయమైంది. ఇలాంటి వేదికలు మరిన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్నది. వీవీసీ మోటార్స్‌కు దశాబ్దాల నుంచి మంచి ఆదరణ ఉన్నది. మా కంపెనీ నుంచి వేలాది మంది వాహనాలు తీసుకున్నారు. మా వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఈవీ వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకువస్తున్నాం.

**– మురళీకృష్ణ, కిరణ్‌కుమార్, వీవీసీ మోటార్స్**

## తక్కువ వడ్డీరేట్లకు వాహన రుణాలు..



అతి తక్కువ వడ్డీ రేట్లతో వాహనదారులకు రుణసదుపాయం కల్పించడం ఎస్బీఐ ధ్యేయం. మా బ్యాంక్ కేవలం 8.85శాతం వడ్డీ రేట్లకే రుణం ఇస్తుంది. అలాగే తక్కువ ప్రాసెసింగ్ ఫీజు తీసుకుంటాం. రెండు రోజుల ఎక్స్ పో షోలో మా స్టాల్‌ను ఖమ్మం నగరం నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సందర్శించారు. ఒకే వేదికపైకి వాహనాలు, బ్యాంకర్లను తీసుకురావడం అభినందనీయం. షో ద్వారా వినియోగదారులు సులభంగా రుణ సదుపాయం, వాహన కొనుగోలు అంశాలను తెలుసుకున్నారు.

**– బట్టు తింగరాజు, సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఎస్బీఐ**

## మా మోడళ్లకు క్రేజ్..



వోల్వో కంపెనీ కార్లు సేఫ్టీకి ప్రసిద్ధి. అలాగే లగ్జరీకి సింబల్. మా కంపెనీ నుంచి ఎన్నో ఫీచర్లు ఉన్న వాహనాలను ప్రదర్శనకు ఉంచాం. మా మోడళ్ల గురించి తెలుసుకోవాలనుకునే ఎంతోమంది మా స్టాల్‌ను సందర్శించారు. ఒకటి కంటే ఎక్కువ వాహనాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి ఉన్న వారి కోసం హైదరాబాద్ నుంచి డెమో వాహనాలను తీసుకువస్తాం. ఎక్స్ పోలో మా స్టాల్‌కు మంచి ఆదరణ లభించింది.

**– పి.శ్రీకాంత్‌రెడ్డి, వోల్వో కంపెనీ ప్రతినిధి**

## జిల్లావాసుల నుంచి మంచి ఆదరణ



ఆటో ఎక్స్ పో నిర్వహణ తీరు చాల బాగుంది. విశాలమైన మైదానంలో 'నమస్తే' షో ఏర్పాటు చేయడం అభినందనీయం. మా కంపెనీ స్టాల్‌ను వందలాది మంది సందర్శించారు. మా కంపెనీ నుంచి విడుదలయ్యే ప్రతి మోడల్‌కు ఓ ప్రత్యేకత ఉంటుంది. ఓక్స్ వ్యాగన్ వాహనాలకు మార్కెట్‌లో మంచి క్రేజ్ ఉన్నది. ప్రదర్శనకు జిల్లావాసుల నుంచి మంచి ఆదరణ లభించింది.

**– పి.రాకేష్, పీపీఎస్ మోటార్స్, వోక్స్ వాగన్ ప్రతినిధి**

## వినియోగదారులకు మరింత చేరువ



ఆటో ఎక్స్ పో ద్వారా మా కంపెనీ మోడళ్లు వినియోగదారులకు చేరువయ్యాయి. జీప్ వాహనాలకు మార్కెట్లో ఓ ప్రత్యేకత ఉంది. ఎక్స్ పోలో ఎంతోమంది వాహన ప్రేమికులు మా కంపెనీ వాహనాలను పరిశీలించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి నూతన కస్టమర్లను సొంతం చేసుకున్నట్లయింది.

**– డోలే నవీన్, జీప్ కంపెనీ రిలేషన్ షిప్ మేనేజర్**

## 'నమస్తే' ఆలోచన భేష్



'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' యాజమాన్యాలు ఆటో ఎక్స్ పో ఏర్పాటు చేయడం మంచి విషయం. వినియోగదారుల సౌలభ్యం కోసం అన్ని కంపెనీల వాహనాలను ఒకే వేదికపైకి తీసుకురావడం, బ్యాంకర్లనూ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం. మా కంపెనీ నుంచి అధునాతన సౌకర్యాలతో రూపుదిద్దుకున్న వాహనాలను ప్రదర్శనకు ఉంచాం. ఒక్కో వాహనం ధర రూ.9.50 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.26 లక్షల వరకు ఉన్నాయి. ఎక్స్‌పో షోలో మా స్టాల్‌కు వినియోగదారుల నుంచి ఎంతో ఆదరణ లభించింది.

**– అంజినాయక్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, గ్రీన్ హోండా**



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, తాళ్లూరి జీవన్

## వినియోగదారులకు మంచి అవకాశం..



ఒకే వేదికపైకి ద్విచక్ర వాహనాలు, కారు కంపెనీలను తీసుకురావడం అభినందనీయం. రెండు రోజుల పాటు సాగిన ఆటో ఎక్స్ పో షోలో మా కంపెనీ స్టాల్‌ను ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎంతో మంది సందర్శించారు. ఎంజెట్ వాహనాలకు ప్రస్తుతం మంచి క్రేజీ ఉంది. మా కంపెనీ నుంచి రూ.15 లక్షల నుంచి రూ.22 లక్షల వరకు ధర పలికే వాహనాలను ప్రదర్శనకు ఉంచాం. వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా మా మోడళ్లు ఉంటాయి.

**– పి.వీరేందర్, ఎంజీ కంపెనీ ప్రతినిధి**

ఖమ్మం నగరంతో పాటు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ దిగ్గజ కంపెనీలైన వోల్వో–కృష్ణ ఎక్స్‌క్లూసివ్ ప్రైవేట్ లిమిటెడ్, మహావీర్ బెంజ్, మహావీర్ స్కోడా, సిట్రోయిన్ ప్రైడ్ మోటార్స్, ప్రైడ్ జీప్–శ్రీకృష్ణా మోటార్స్ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెనెల్లి–కీ వే, వెంకటరమణ బజాజ్, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఆర్కా రెనాల్ట్, ఎంజీ రామ్ గ్రూప్, కియా ఆటోమోటివ్, రాయపూడి ఆటోమొబైల్స్, జావా ఎజ్డీ–జీకే ఆటోమోటివ్స్, కాకతీయ టొయోటా, వెంకటరమణ మోటార్స్(టాటా), వీవీసీ మహీంద్రా, గ్రీన్ హోండా–కపిల్ మోటార్స్, వజ్ర టీవీఎస్ వంటి కంపెనీలు స్టాళ్లలో తమ కంపెనీ నుంచి రకరకాల వాహనాలను స్టాళ్లలో ప్రదర్శనకు ఉంచారు. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు స్టాళ్ల వద్ద అందుబాటులో ఉండి వాహనాలు కొనుగోలు చేసే వినియోగదారులకు రుణ సదుపాయం కల్పించారు. ప్రదర్శనలో బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్ రాపర్తి శరత్, నమస్తే తెలంగాణ బీఎం రేనా రమేశ్, బ్యూరో ఇన్‌చార్జి మాటేటి వేణుగోపాల్, యాడ్స్ డిప్యూటీ మేనేజర్ బోయిన శేఖర్‌బాబు, సర్క్యులేషన్ మేనేజర్ రాంబాబు, యాడ్స్ సిబ్బంది పసుపులేటి నాగరాజు, సోలిపురం సురేందర్‌రెడ్డి, ఉల్లోజు వెంకన్న, పుట్టా ప్రభాకర్, సైరి శ్రీనివాస్, మల్లెల సురేశ్, అమృతపు కరుణాకర్, మాద దశరథ్, నమస్తే సిబ్బంది పాల్గొన్నారు.

**బంపర్ డ్రా విజేతలకు బహుమతి ప్రదానం..**

స్టాళ్ల సందర్శనకు వచ్చిన వారిని ప్రోత్సహించేందుకు 'నమస్తే' బంపర్ డ్రా ఏర్పాటు చేసింది. డ్రాలో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బహుమతులు అందజేశారు.

**కంపెనీ ప్రతినిధులకు జ్ఞాపికలు..**

రెండు రోజుల పాటు జరిగిన ఆటో షోలో స్టాల్స్ ఏర్పాటు చేసిన వివిధ కంపెనీల ప్రతినిధులు, బ్యాంకర్లకు ఆదివారం 'నమస్తే తెలంగాణ' ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్లు ఇచ్చింది.

## వాహన ప్రేమికులకు చక్కటి వేదిక 'షో'

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వాహన ప్రేమికులు అబ్బురపడేలా 'నమస్తే తెలంగాణ', తెలంగాణ టుడే' ఖమ్మం నగరంలో ఆటో ఎక్స్‌పో షో నిర్వహించాయని, ఆయా మీడియా సంస్థల చేసిన కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఖమ్మం నగరంలో రెండో రోజు ఆదివారం నిర్వహించిన షో ముగింపు సభలో ఆయన మాట్లాడారు. అనేక దిగ్గజ కంపెనీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఆలోచన గొప్పదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంపెనీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయని కొనియాడారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతిఒక్కరికీ వాహనం అవసరమైందన్నారు. నాలుగు షోరూంలు చూసి, ఐదారు వాహనాలు చూసే అవసరం లేకుండానే 'నమస్తే తెలంగాణ' షో ఏర్పాటు చేసిందన్నారు. వినియోగదారులు అన్ని స్టాళ్లు సందర్శించి తమకు నచ్చిన వాహనాలను కొనుగోలు చేశారన్నారు. టెస్ట్ డ్రైవ్ చేసి మరీ కొనుగోలు చేసే అవకాశం కల్పించినందుకు యాజమాన్యాలను అభినందించారు. బ్యాంకర్లు వినియోగదారుల సందేహాలను నివృత్తి చేసి, తక్కువ వడ్డీ రేట్లకు రుణసదుపాయం కల్పించడం మంచి విషయమన్నారు. ఒకవైపు తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో ముఖ్యభూమిక పోషిస్తున్న 'నమస్తే తెలంగాణ' మరోవైపు ఆటో ఎక్స్‌పో షో వంటి ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

## వినియోగదారుల నమ్మకం మహావీర్ గ్రూప్



వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన వాహనాలను అందించడమే మహావీర్ గ్రూప్ ధ్యేయం. మార్సిడోస్, స్కోడాతో పాటు బెంజ్ కార్లు సైతం మా కంపెనీ మా సొంతం. ఎక్స్ పోలో మా స్టాల్‌ను సందర్శించిన ప్రతి కస్టమర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఎక్స్ పో ఆలోచన చేసి 'నమస్తే' మంచి పని చేసింది. ఇలాంటి ప్రదర్శనలతో కంపెనీలతో పాటు ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది.

**– మహ్మద్ అజార్, మార్కెటింగ్ హెడ్, మహావీర్ గ్రూప్**

## టీవీఎస్ అన్ని వర్గాలకు సుపరిచితం..



టీవీఎస్ కంపెనీ అంటే తెలియని వారు ప్రస్తుత సమాజంలో ఎవరూ ఉండరు. మా కంపెనీ వినియోగదారుల అభిప్రాయాలను గౌరవిస్తుంది. వారి అభిరుచులకు అనుగుణంగా నూతన మోడళ్లను మార్కెట్లోకి తీసుకువస్తుంది. పల్లెలు మొదలుకొని పట్టణాల వరకు ఎవరైనా టీవీఎస్ వాహనాలను ఆదరిస్తారు. మా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం.

**– రాయపూడి నవీన్, ఎండీ, రాయపుడి మోటార్స్**




ఆటో షోలో స్టాల్స్ ఏర్పాటు చేసిన వాహన కంపెనీ ప్రతినిధులకు జ్ఞాపికలను అందజేస్తున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, తదితరులు





వివిధ కంపెనీల కార్లను పరిశీలిస్తున్న కస్టమర్లు, కస్టమర్లకు వివరాలను తెలియజేస్తున్న కంపెనీ ప్రతినిధులు







హాకీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

# హోరాహోరీగా హాకీ, బాస్కెట్‌బాల్ పోటీలు

పాల్వంచ, ఫిబ్రవరి 4 : పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలోని కేటీపీఎస్‌లో టీఎస్‌జెన్కో హాకీ, బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలు రెండోరోజు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. మొదటిరోజు జరిగిన మ్యాచ్‌లో హాకీ మ్యాచ్‌లో కేటీపీఎస్ 5,6 దశల జట్టు 7వ దశ జట్టుపై విజయం సాధించింది. బీటీపీఎస్ జట్టు విద్యుత్ సౌధ జట్టుపై విజయం సాధించింది. అదేవిధంగా కేటీపీఎస్ 7వ దశ జట్టు, వైటీపీఎస్ జట్టుపై 15 బాస్కెట్లతో విజయం సాధించింది. బాస్కెట్‌బాల్ రిఫరీగా జబ్బార్, హాకీ ఎంపైర్లుగా ఇలియాజ్, మీరాలు వ్యవహరించారు. ఈ క్రీడలను జెన్కో స్పోర్ట్స్ డిప్యూటీ సెక్రటరీ లోహిత్ ఆనంద్ పర్యవేక్షించారు.



# మద్యం మత్తులో ఆకతాయిల హల్‌చల్

## మందలించిన సాధారణ పౌరులతోపాటు పోలీసులపైనా కర్రలతో దాడి

### ఖమ్మం రూరల్ మండలంలో ఘటన

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 4: మద్యం మత్తులో ఆకతాయిలు ఇద్దరు సాధారణ పౌరులతో పాటు పోలీసులపై దాడి చేసిన ఘటన ఆదివారం ఖమ్మం జిల్లా 'ఖమ్మం రూరల్' మండల పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్‌కు చెందిన కొందరు యువకులు శనివారం అర్ధరాత్రి పూటుగా మద్యం తాగి రూరల్ మండల పరిధిలోని ధాబాకు వచ్చారు. అల్పాహారం తిన్నతర్వాత బిల్లు చెల్లించే విషయాంలో ఆకతాయిలకు యాజమాన్యానికి మధ్య వాగ్వాదం వచ్చింది. డబ్బులు చెల్లించాలని యాజమాన్యం నిలదీయడంతో యువకులు ధాబా సిబ్బందిపై కర్రలతో దాడికి దిగారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న తెల్దారుపల్లికి చెందిన యువకులు రాంబాబు, ఉపేందర్ సదరు యువకులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మద్యం మత్తులో ఊగిపోతున్న ఆకతాయిలు రాంబాబు, ఉపేందర్‌పైనా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ధాబా వద్దకు చేరుకున్నారు. ఎస్సైతోపాటు పోలీస్ సిబ్బందిపైనా యువకులు దాడికి పాల్పడి గాయపరిచారు. ఎస్సై, పోలీసులు తీవ్రంగా స్పందించి తమదైన శైలిలో యువకుల ఆటకట్టించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గాయాలపాలైన రాంబాబు, ఉపేందర్‌ను ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ఘటనలో గాయపడిన ఎస్సై, పోలీస్ సిబ్బంది ఓ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఆదివారం దాడికి పాల్పడిన పలువురిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.



వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్న ఖమ్మం రూరల్ ఎస్సై సురేష్

# పెద్దమ్మతల్లి సన్నిధిలో భక్తుల సందడి

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 4 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పిల్లలకు అన్నప్రాసన, తలనీలాలు సమర్పించి తమను చల్లంగ చూడమని వేడుకున్నారు. సత్రాలు నిండిపోవడంతో భక్తులు చెట్లకింద వంటావార్పు చేపట్టారు. ఆలయ అధికారులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు


